ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్ : జయశంకర్ సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బొడ్రాయిబజార్, జూన్ 21 : తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని, ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలను భవిష్యత్ తరాలకు అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు జయశంకర్ సార్ పడిన తపన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులుగౌడ్, ఆత్మకూర్.ఎస్ మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావు, ఆకుల లవకుశ, బైరు వెంకన్న బత్తుల రమేశ్, రేణుబాబు, కక్కిరేణి నాగయ్య, అనీల్‌రెడ్డి, మహ్మద్ షకీల్, రమేశ్, వినయ్, మధు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చౌరస్తా వద్ద జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దూళిపాల ధనుంజయనాయుడు. ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : స్వరాష్ట్ర సాధన కోసం అవిశ్రాంత కృషి చేసిన యోధుడు, అమరజీవి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీశైలం, నాయకులు గోపగాని శ్రీనివాస్, తడకమల్ల రవికుమార్, సంతోష్, సాయి పాల్గొన్నారు.

కోదాడ : తెలంగాణ సాధన కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు. కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ముందు జయశంకర్ సార్ చిత్రపటానికి డాక్టర్ బ్రహ్మం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎడమకాల్వ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర్‌రావు, తెలంగాణ ఉద్యమ నాయకుడు వెంకటనారాయణ పాల్గొన్నారు.

నడిగూడెం : ప్రొఫెసర్ జయశంకర్ ఆశయా లు సాధించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సోమయ్య అన్నారు. కళాశాలలో జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల పరిధిలోని పాలెఅన్నారం జడ్పీహెచ్ఎస్‌లో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం గుజ్జుల నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే మందుల సామేల్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి, జూన్ 21 : తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని పురపాలక సంఘం అభివృద్ధి గురించి పాలకవర్గంతో సమీక్షించారు. ఆనంతరం మాట్లాడుతూ.. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాంగటి అనసూయ రాములు, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

● జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి నాగయ్య

తాటిపాముల గ్రామంలో ఆయిల్‌పామ్ సాగు పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి నాగయ్య

తిరుమలగిరి, జూన్ 21 : నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తాటిపాముల గ్రామంలో ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించి సాగుపై రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పంటకు కూలీల ఖర్చులు తక్కువ, కోతుల బెడద ఉండదని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ఉద్యాన వన అధికారి స్రవంతి, ఏఈఓ వెంకట్‌రెడ్డి, పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ హరీశ్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, క్షేత్ర సహాయకులు ముత్యం రాజు, నాగరాజు, భద్రాచలం, రమేశ్, కరుణాకర్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

రాజాపేట, జూన్ 21 : మండలంలోని రేణికుంట గ్రామ శివారులో సంకల్ప సిద్ధి వేంకటేశ్వరాలయంలో శుక్రవారం కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి ఆలయ ప్రధానార్చకుడు శ్రీమాన్ అర్చకం వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు కూర కల్యాణీబద్రీనాథ్, సూదిరెడ్డి కళావతీనాగిరెడ్డి, కుంబాల శోభారాణీఎల్లారెడ్డి, పట్టం మంజులారాఘవేంద్ర, సమ్మెట వెంకటరాజేశ్వరీశ్రీనివాస్‌రావు దంపతులు పాల్గొన్నారు.

గంధమల్ల చెరువు కట్ట మరమ్మతు పనులను ప్రారంభిస్తున్న ఇరిగేషన్ ఏఈ రాంపతి

గంధమల్ల చెరువు కట్ట మరమ్మతు పనులు ప్రారంభం

తుర్కపల్లి, జూన్ 21 : మండలంలోని గంధమల్ల గ్రామంలో గల గంధమల్ల చెరువు కట్ట మరమ్మతు పనులను ఇరిగేషన్ ఏఈ రాంపతి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కట్ట మరమ్మతులు, ఇతర పనులకు ప్రభుత్వం రూ.3.50లక్షలు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికాంత్, కాంగ్రెస్ నాయకులు బొత్త రాములు, ఎల్లేశ్, నర్సింహులు, తిరుపతి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత

రాజాపేట, జూన్ 21 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలపై మండలంలోని రాజాపేట, రేణికుంట గ్రామాల్లో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో కళాకారులు జహంగీర్, గొల్ల కిట్టు, తాటిపాముల శంకర్, మందుల కృష్ణ, ఎర్ర చరణ్‌రాజ్, లావణ్య, పరంజ్యోతి, జగత్‌జ్యోతి పాల్గొన్నారు.

10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

రామన్నపేట (వలిగొండ), జూన్ 21 : అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ సాదిక్ అశోక్ లేలాండ్ వాహనంలో సుమారు 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని భువనగిరికి తరలిస్తున్నాడు. వలిగొండ పట్టణ శివారులో పట్టుకొని వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సాదిక్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ పరామర్శ

నాగారం, జూన్ 21 : బీఆర్ఎస్ మండల యూత్ నాయకుడు, ఫణిగిరికి చెందిన తీగుళ్ల యాదగిరి తండ్రి చంద్రయ్య మరణించారు. ఆయన భౌతికకాయాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీపీ కూరం మణీవెంకన్న, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రఘునందన్‌రెడ్డి, గుండగాని అంబయ్య, చిప్పలపల్లి సోమయ్య, పొదిలి రమేశ్, ఈదుల కిరణ్, నాతి మహేశ్, ఆంజనేయులు, చిరంజీవి, రాజు, లాజర్, ఎల్లయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మోత్కూరు, జూన్ 21 : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వ నద్దినాల భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాల మాహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు బోడ బాబూరావు అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బిక్కేరు వాగు సమీపంలో ఉన్న సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా పెట్టి పట్టా చేసుకోవడానికి ప్రయత్నం చేయగా దళితులమంతా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అడ్డుకున్నట్లు తెలిపారు. ఆ భూమిని ఎవరూ సాగు చేసుకోవద్దని అప్పటి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదన్నారు. సదరు భూమిని గ్రామానికి చెందిన కొందరు మళ్లీ కబ్జా పెట్టి సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై తాసీల్దార్ దృష్టికి పలు మార్లు తీసుకెళ్లామన్నారు. జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో వెంట గుంటి ఆనందం, సత్తయ్య, వెంకన్న, యాదగిరి, రాములు, నర్సింహ పాల్గొన్నారు.

నేడు మోత్కూరు మండల సర్వసభ్య సమావేశం

మోత్కూరు, జూన్ 21 : మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రచ్చ కల్పనాలక్ష్మీనర్సింహారెడ్డి అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, ఎంపీటీసీలు హాజరు కావాలని కోరారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం

మోత్కూరు, జూన్ 21 : పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ ప్రతినిధులు విష్ణు సహస్రనామ స్తోత్రపారాయణం, విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముప్ప వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కొప్పుల కరుణాకర్‌రెడ్డి, గుండా మల్లేశం, ప్రధాన కార్యదర్శి సోమ వెంకటేశ్వర్లు, ప్రతినిధులు చంద్రారెడ్డి, మంగేశ్, వెంకట్‌రెడ్డి, సోమయ్య, నర్సింహ, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

సూర్యాపేట లీగల్ : జిల్లా కోర్టు ఆవరణలో యోగాసనాలు వేస్తున్న న్యాయమూర్తులు

కోదాడ రూరల్ : కోర్టు ఆవరణలో యోగాలో పాల్గొన్న జడ్జి శ్యామ్‌సుందర్

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో యోగాసనాలు వేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్

ఘనంగా యోగా దినోత్సవం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు యోగాసనాల్లో పాల్గొనారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యోగాతో శారీరక, మానసిక ప్రయోజనాలు కలుగుతాయని కావునా అందరూ యోగాపై అవగాహన పెంచుకుని దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా ఒత్తిడి, ఆందోళనను తగ్గించి నిరాశ, నిస్పృహల నుంచి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. మందులతో నయం చేయలేని అనేక రుగ్మతలు యోగాతో నివారించబడుతాయని, ఆరోగ్యవంతమైన సమాజం యోగాతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరిలో వైద్య సిబ్బందితో కలిసి యోగాసనం వేసిన డీఎంహెచ్ఓ కోటాచలం

సూర్యాపేట సిటీ : జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి యోగాసనాలు వేస్తున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

సూర్యాపేట రూరల్ : ఇమాంపేట ఆదర్శ పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చేయి చేయి కలిపి అండగా నిలిచి..

● కోమాలో ఉన్న వ్యక్తి కుటుంబానికి రూ.2.50 లక్షల సాయం


కోమాలో ఉన్న సురేశ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న సురేశ్, క్రాంతికుమార్

నేరేడుచర్ల, జూన్ 21 : పరిసర ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు ఎటువంటి ప్రమాదం సంభవించిన, గాయపడ్డా, అనారోగ్యానికి గురైన నేరేడుచర్ల ప్రజలు వారికి అండగా నిలుస్తున్నారు. సామాజిక మధ్యమాల ద్వారా కానీ, స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా కానీ తెలుసుకుని వారికి ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఈ క్రమంలో తలకు గాయమై మెదడులో రక్తం గడ్డకట్టి కోమాలో ఉన్న పెంచికల్‌దిన్నె గ్రామానికి చెందిన కొంజేటి సురేశ్ కుటుంబానికి శుక్రవారం రూ.2.50లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎనిమిది నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో సురేశ్ తలకు బలమైన గాయం కావడంతో మెదడులో రక్తం గడ్డకట్టి కోమాలోకి వెళ్లాడు. వైద్యం కోసం కుటుంబ సభ్యులు ఇప్పటికే దాదాపు రూ.30 లక్షల వరకు అప్పు చేశారు. వైద్యం చేయించడానికి సొమ్ము లేక నానా అవస్థలు పడుతుండడంతో పలువురు వీరి దీనస్థితిని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. స్పందించిన నేరేడుచర్లకు చెందిన యారవ సురేశ్, న్యాయవాది సుంకరి క్రాంతికుమార్ సారథ్యంలో దాతల సహకారంతో రూ.2.50 లక్షలు సేకరించి ఈ మొత్తాన్ని ఖమ్మంలో ఉంటున్న సురేశ్ కుటుంబానికి అందజేశారు. ఎవరైనా ఆర్థిక సాయం అందించాలనుకుంటే 9949416933 నంబర్‌కు ఫోన్ పే ద్వారా అందించాలని వారు కోరారు.

దొంగను పట్టుకుని పోలీసులకు అప్పగింత

నేరేడుచర్ల, జూన్ 21 : తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డ దొంగను పట్టుకుని చెట్టుకు కట్టేసి పోలీసులకు అప్పగించిన ఘటన నేరేడుచర్ల పట్టణంలో శుక్రవారం జరిగింది. స్థానికుల, ఇంటి యజమాని భూపాల్‌రెడ్డి తెలిపిన వివరాలు.. భూపాల్‌రెడ్డి తన భార్య నాగలక్ష్మితో కలిసి పట్టణంలోని శివాలయానికి వెళ్లే బైపాస్ రోడ్డులో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున ఇంటికి తాళం వేసి తన స్వగ్రామం పాలకవీడుకు పొలం పనులకు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేటకు చెందిన గొల్ల మహేశ్, పవన్, గుంటూరు జిల్లా కారంపూడికి చెందిన బాబావలి తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. బీరువా తెరిచి అందులో ఉన్న రూ.80 వేల నగదు, రెండు తులాల మూడు బంగారు ఉంగరాలు, దిద్దులు, రెండు జతల ముక్కు పుడకలు అపహరించారు.

ఇంతలోనే భూపాల్‌రెడ్డి భార్యతో కలిసి ఇంటికి చేరుకున్నాడు. తాళం తీసి ఉండడంతో ఇంట్లోకి వెళ్లగా ముగ్గురిలో ఒకడు పట్టుబడగా మరో ఇద్దరు పారిపోయాడు. వెంటనే చుట్టుపక్కల వారు వచ్చి మహేశ్‌ను చెట్టుకు కట్టేసి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు మహేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. భూపాల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు.

అరుంధతి రాయ్‌పై కేసులను ఉపసంహరించుకోవాలి

● సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి శివకుమార్

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి శివకుమార్

నేరేడుచర్ల, జూన్ 21 : అరుంధతి రాయ్‌పై పెట్టిన కేసులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎవరు ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టడం ప్రధాని మోదీకి అలవాటైందని దుయ్యబట్టారు. సమావేశంలో పీఓఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్, పార్టీ నాయకులు రంగన్న, శ్యామల, లక్ష్మి, పావని, సత్యక్క, మరియమ్మ పాల్గొన్నారు.

కీతవారిగూడెం విద్యుత్ సమస్యలకు త్వరలో పరిష్కారం

● ఎంపీటీసీ మైమున్నీసాబేగం

గరిడేపల్లి, జూన్ 21 : కీతవారిగూడెం గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలకు త్వరలో పరిష్కారం లభించనున్నట్లు గ్రామ ఎంపీటీసీ మైమున్నీసాబేగం చాంద్‌మియా శుక్రవారం తెలిపారు. కొద్ది రోజులుగా లో ఓల్టేజీ సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే పలుచోట్ల కరెంట్ పోల్స్ దెబ్బతిన్నట్లు చెప్పారు.

సమస్యను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీ తీర్మానం ఇప్పటికే విద్యుత్ అధికారులకు అందించినట్లు తెలిపారు.

అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థినికి సూపర్ 20 స్కాలర్‌షిప్

తిరుమలగిరి, జూన్ 21 : పదో తరగతి పాసైన విద్యార్థినీ విద్యార్థులకు జటాధరా ఎడ్యుకేషనల్ టెక్నాలజీ నిర్వహించిన సూపర్ 20 స్కాలర్‌షిప్‌నకు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రవల్లిక ఎంపికైంది. ఈ సందర్భంగా ఆ సంస్థ వారు శుక్రవారం స్కాలర్‌షిప్ కిట్‌ను పాఠశాల పిన్సిపాల్ వేముల బాలరాజు చేతుల మీదుగా విద్యార్థినికి అందజేశారు. ఈ స్కాలర్‌షిప్ ద్వారా రెండేండ్లు విద్యార్థినికి ఐఐటీ, జేఈఈకు ఆన్‌లైన్ కోచింగ్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అనంతరం పాఠశాలలో యోగా డే ను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, జటాధరా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణ్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

● ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు నవీన్

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఇఫ్టూ నాయకులు

బొడ్రాయిబజార్, జూన్ 21 : రాష్ట్రంలో మూడు లక్షలకు పైగా ఉన్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను యుద్ధ ప్రాతిపదికన పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కామళ్ళ నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 26న కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నా కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిస్ గెజిట్‌లను కాకుండా చాలా తక్కువ వేతనాలతో కుదించిందని ఇది కార్మిక వ్యతిరేక చర్య అన్నారు. కేజీబీవీ, మిషన్ భగీరథ, మోడల్ స్కూల్, గ్రామ పంచాయతీ, ఆశ, అంగన్‌వాడీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలన్నారు. కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, దుర్గ ప్రసాద్, సామ నర్సిరెడ్డి, శివ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

● సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రన్‌మియా

మోతె : ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

మఠంపల్లి, జూన్ 21 : గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రన్‌మియా అన్నారు. శుక్రవారం మండలంలోని కృష్ణతండా, గుర్రంబోడు, బీమ్లాతండా, రామచంద్రాపురంతండా, సుల్తాన్‌పురంతండా పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూక్య సైదా, ఉపాధ్యక్షుడిగా రమావత్ లక్ష్మి, కార్యదర్శిగా బానోతు నాగలక్ష్మి ఎన్నికయ్యారు.

కార్మికుల ధర్నా

మోతె : గ్రామ పంచాయతీ కార్మికుల ఆరు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేసి వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర, మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశ్, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలు కాపాంటి నాగమణి, గౌరవ సలహాదారులు జలగం తిరుపతయ్య, వీరయ్య, సంతోశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం

బొడ్రాయిబజార్ : ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ, పీడీఎస్యు, విద్యార్థి జన సమితి నాయకులు

బొడ్రాయిబజార్, జూన్ 21 : విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడడం సరికాదని నీట్ పశ్నపత్రం లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరుపాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక 60 ఫీట్ల రోడ్‌లో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ అందకారంలో నెట్టబడినా, వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నా బీజేపీ పాలిత రాష్ట్రాలు బీహార్, హర్యానా, గుజరాత్‌లో పేపర్లు లీకైనా ప్రధాని నోరు మెదపకపోవడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లగొండ నాగయ్య, ధరావత్ రవి, ముస్లి మైనార్టీ జిల్లా నాయకులు షేక్ జహంగీర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ల వినయ్, పిడమర్తి భరత్ పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

మోతె : నీట్ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు అన్నారు. మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశ